క్లుప్తంగా

లయన్స్ క్లబ్ కమిటీ ఎన్నిక


బ్రహ్మచారి


రాజ మనోహర్

పాల్వంచ: లయన్స్ క్లబ్ పాల్వంచ గోల్డ్ నూతన కమిటీని ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గ్లోబల్ సర్వీస్ టీం కోఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేపూరి బ్రహ్మచారి, సెక్రటరీగా మాడిశెట్టి రాజమనోహర్, కోశాధికారిగా కాటా నవీన్‌లను ఎన్నుకున్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ.. క్లబ్ ఆధ్వర్యంలో తొమ్మిది సంవత్సరాలుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చాట్ల శ్రీనివాసరావు, రోశయ్య చౌదరి, పుట్టా నాగేశ్వరరావు, పోట్రు సతీశ్, యశ్వంత్, సామా మాసిరెడ్డి, రామచంద్రారెడ్డి, నారాయణ, తాటిపల్లి శ్రీనివాస్, సమీర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేయొద్దు


మాట్లాడుతున్న తహసీల్దార్ రంగాప్రసాద్

పాల్వంచరూరల్: మండలంలో కొనుగోలు కేంద్రాల్లో ఇంకా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించని కేంద్రాల్లో నిర్దేశించిన తేమ శాతం, శుద్ధి చేసిన ధాన్యాన్ని గుర్తించి వెంటనే కాంటాలు పెట్టి మిల్లులకు తరలించాలని తహసీల్దార్ రంగాప్రసాద్ ఆదేశించారు. స్థానిక తహసీల్‌లో బుధవారం పాల్వంచ సహకార సొసైటీ సిబ్బంది, వ్యవసాయశాఖ అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. రెడ్డిగూడెం, దంతలబోరు కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల మేరకు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

ఇల్లెందు: మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ఎన్డీ చంద్రన్న వర్గం ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యదళ్లపల్లి సత్యం డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కృష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రమేష్, వెంకయ్య, రాజయ్య, వీరయ్య, సమ్మయ్య, ధర్మయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు పొడిగింపు

ఇల్లెందురూరల్: మహబూబాబాద్ డిపోకు చెందిన మహబూబాబాద్–ఇల్లెందు శాతవాహన బస్సు సర్వీసు ఇల్లెందులోని బస్టాండు నుంచి కరెంటాఫీసు వరకు పొడిగించినట్లు మహబూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రయాణికుల అభ్యర్థన మేరకు ఈ సదుపాయం కల్పించామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

‘పది’లో మెరుగైన ఫలితాలు

కొత్తగూడెంఅర్బన్: స్థానిక మేదరబస్తీలోని శ్రీరాగా స్కూల్ విద్యార్థులు రుత్విక్ 9.7, ప్రదీప్తి 9.5, సిద్దార్థ 9.5, సాయి జశ్వంత్ 9.2, శ్రుతి 9.0 జీపీఏ సాధించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను యాజమాన్యం మల్లారపు వరప్రసాద్, కవిత అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు.


కొత్తగూడెంఅర్బన్: ఉత్తీర్ణులైన విద్యార్థులతో ఎస్ఆర్ డీజీ పాఠశాల ఉపాధ్యాయులు

■ **ఎస్ఆర్‌డీ పాఠశాల ప్రభంజనం**

ఎస్ఆర్‌డీ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కుశల్, సాయికుమార్ 10, శ్రీనిత, నిఖిత, రాజవర్ధిని, ధీరజ్‌కుమార్, శివసాయి 9.8, మనోహర్, బ్రహ్మతేజ, బబితా, అభిలాష్ 9.7 జీపీఏ సాధించారు. విద్యార్థులను చైర్మన్ ఏ.వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కొత్తగూడెం జోనల్ ఇన్‌చార్జ్ సతీష్, ప్రిన్సిపాల్ తిరుమలరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

■ **లిటిల్ బడ్స్ విజయదుందుభి**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో లిటిల్ బడ్స్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. బి.సాయిరాం 10, టి.ఝాన్సీ 9.7, బి.తన్వీ 9.5, బి.గీతిక 9.3, ఏ.సంతోష్ 9.2, బి.దినేష్ 9.2 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ విజయ్‌కుమార్, హెచ్ఎం విద్యార్థులను అభినందించారు.

■ **త్రివేణి పాఠశాల విజయకేతనం**


విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

కొత్తగూడెంరూరల్: పదో తరగతి ఫలితాలలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 56 మంది 10/10 సాధించారు. డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ.. 479 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఎక్కువ మంది ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

■ **సెయింట్ పీటర్స్ విజయఢంకా**

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం పట్టణంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఎస్కే ఫాతిమా 9.0, ఎస్కే తహసీన్ 8.3, సీహెచ్ రక్షిత 7.5, జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ కంచి జవహర్ జో బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెన్నా, రమేష్, సరోజ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో ఉపాధ్యాయులు

■ **డీఏవీ విద్యార్థుల సత్తా..**


హర్షవర్ధనికి స్వీట్ తినిపిస్తున్న ప్రిన్సిపాల్ రామారావు

పాల్వంచ: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో డీఏవీ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ధరావత్ హర్షవర్ధని 10, సీహెచ్.హన్సిక, అక్షయ, కావేరి రామ్, స్నేహ 9.8 జీపీఏ సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎ.రామారావు అభినందించారు.

■ **‘ఇందిరా ప్రియదర్శిని’ హవా**

పది ఫలితాల్లో పాల్వంచకు చెందిన న్యూ ఇందిరా ప్రియదర్శిని విద్యార్థులు హవా కొనసాగించారు. డి.వర్షిత, ఎం.శివానీ 9.5, ఎస్‌కె.షబ్‌నాం 9, సాహితి, ఎండీ.మిష్‌బా ఇరామ్, కె.పూజిత, కె.నవ్యశ్రీ, ఎన్.ప్రసన్న 8.7 మార్కులు సాధించారు. వీరిని కేఎల్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ కె.నాగమణి, ప్రిన్సిపాల్ సుమతి అభినందించారు.

అనాథాశ్రమంలోని యువకుడికి 10 జీపీఏ


మహేశ్

పాల్వంచ యువసేన అనాథాశ్రమంకు చెందిన రాపల మహేశ్ ఖమ్మం శ్రీ చైతన్య స్కూల్‌లో చదువుతున్నాడు. బాగా చదువుతున్నాడని దాతల సహకారంతో ఖమ్మం శ్రీచైతన్యలో చదివించారు. కాగా పదికి పది పాయింట్లు సాధించి సత్తా చాటాడు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు పోట్రు ప్రవీణ్ అభినందించారు. మహేశ్‌ది పాల్వంచ మండలం పునుకుల గ్రామం, చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు లేకపోవడంతో యువసేన అనాథాశ్రమంలో ఆశ్రయం పొందాడు.

■ **10 జీపీఏ సాధించిన విద్యార్థులు**


విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న, మాంటిస్సోరీ డైరెక్టర్ సుధాకర్

ఇల్లెందు: పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో టి. హాసినీ, జి.రిషికా, మార్గదర్శిని స్కూల్‌లో షగుప్తా మహావీన్, కాకతీయ స్కూల్‌లో జి.శశాంక్ 10 జీపీఏ సాధించారు.


టి.హాసిని


జి.రిషిక


మహావీన్


జి.శశాంక్


ఎం.నిఖిల్, జేజీఎస్ ప్రభుత్వ హైస్కూల్


బి.పూజ, గిరిజన గురుకులం, సుదిమళ్ల


ఎండీ అమీన్‌పాషా, మైనార్టీ గురుకులం

సత్తా చాటిన ‘ప్రభుత్వ’ విద్యార్థులు


విశాల్ బీసీ గురుకులం

టేకులపల్లి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ విద్యా సంస్థల బాలబాలికలు సత్తా చాటారు. మండలంలో మొత్తం 12 ఉన్నత పాఠశాలలు ఉండగా, 480 మంది విద్యార్థులకు గాను 352 మంది (73 శాతం) ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ ఠాకూర్ రాంసింగ్ తెలిపారు. అత్యధికంగా బొమ్మనపల్లి జెడ్పీహెచ్ఎస్ వంద శాతం ఉత్తీర్ణత నమోదైందని వెల్లడించారు. కాగా బీసీ బాలుర గురుకులానికి చెందిన పాలకట్ల విశాల్ 9.5 జీపీఏ సాధించి ప్రభుత్వ విద్యాసంస్థల్లో మండల టాపర్‌గా నిలిచాడని తెలిపారు.


సున్నం మహేష్, ప్రభుత్వ పాఠశాల పాపకొల్లు

జూలూరుపాడు: బుధవారం విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. మండలంలోని పాఠశాలల్లో 358 మంది విద్యార్థులకు గాను 302 మంది (84.3 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ మీడియం విద్యార్థి సున్నం మహేష్ 9 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా మండల టాపర్లను మండల విద్యాశాఖాధికారి గుగులోతు వెంకట్ అభినందించారు.

తగ్గిన ఉత్తీర్ణత...

పాల్వంచరూరల్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ హైస్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం తగ్గింది. మండలంలో మొత్తం 1,299 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షా రాయగా 954 మంది (73.441శాతం) ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ శ్రీరామ్మూర్తి తెలిపారు.


జశ్వంత్‌సాయి, టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్, మణుగూరు

పాల్వంచ: పదో తరగతి ఫలితాల్లో పాల్వంచ పట్టణ, మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గింది. మొత్తం 23 పాఠశాలల్లో 1,299 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 954 మంది ఉత్తీర్ణులయ్యారు. 73.441 శాతం ఉత్తీర్ణత సాధించారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ (బాలురు) మణుగూరు 85.52శాతం పాస్ అయ్యారు. గంధం జశ్వంత్ సాయి 10 జీపీఏ సాధించాడు.


బుడిగ కళ్యాణ్

సుజాతనగర్: బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో సుజాతనగర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 64 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 225 మంది పరీక్షలు రాయగా 145 మంది ఉత్తీర్ణులయ్యారు. మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుడిగ కల్యాణ్ 9 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.

ఆశ్రమ పాఠశాలల్లో...

ఇల్లెందు: ఇల్లెందులో 1172 మంది విద్యార్థులకు 950 మంది ఉత్తీర్ణత సాధించారు. గిరిజన సంక్షేమ శాఖలో ఇల్లెందు ఏటీడీఓ పరిధిలో 16 ఆశ్రమ పాఠశాలలలో 548 మందికి 433 మంది ఉత్తీర్ణత సాధించారు. మైనార్టీ గురుకులంలో ఎండీ అమీన్‌పాషా 9.2 జీపీఏ సాధించాడు.

ఆదీవాసీ సదస్సును విజయవంతం చేయండి

ఇల్లెందురూరల్: ఈ నెల 21న విశాఖపట్టణంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న అఖిల భారత ఆదివాసీ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని మర్రిగూడెం గ్రామపంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలో ఆదివాసీ నాయకులు ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు. ఆదివాసీ నాయకులు చింత నర్సింహారావు, గొగ్గెల రాజు మాట్లాడుతూ.. ఆదివాసీలపై జరుగుతున్న దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి, అడవి, అటవీ సంపదల పైన హక్కులను తిరిగి సాధించుకోవడం కోసం ఆదివాసీలందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. దేశంలోని ఆదివాసీలందరినీ ఒకతాటి మీదకు తెచ్చేందుకు విశాఖపట్టణంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిరంజీవి, నరేష్, సురేష్, నరేందర్, మల్లేష్, ప్రభాకర్, సంజీ, రామనాథం, రాజేష్, వీరభద్రం పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆదివాసీ నాయకులు

రేగా కాంతారావు క్షమాపణ చెప్పాలి


మాట్లాడుతున్న రవి

ఇల్లెందు: దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగర్ గ్రామంలో జరిగిన తునికాకు బోనస్ చెక్కుల పంపిణీ సభలో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను పినపాక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావు దౌర్జన్యం చేయటాన్ని ప్రజలు నిరసించాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు డాక్టర్ జి.రవి కోరారు. బుధవారం ఇల్లెందులో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేను ప్రభుత్వ విప్ దుర్భాషలాడటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. 2009లో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాతాలు చెప్పుకునే పంతుళ్లకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేస్తే అదే కాంగ్రెస్‌కు వెన్ను పోటు పొడిచిన చరిత్ర కాంతారావుది అన్నారు. కాంతారావు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. శ్రీనివాసరావు, తిరుమల్, కృష్ణ, గోపాల్, ఆనంద్ పాల్గొన్నారు.

తుమ్మలను కలిసిన హరిప్రియ


మాజీ మంత్రి తుమ్మలతో ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ తదితరులు

ఇల్లెందు: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే హరిప్రియ బుధవారం ఖమ్మంలోని తుమ్మల నివాసంలో కలిశారు. ఈ నెల 12న బయ్యారంలో జరగనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరారు. ఆమె వెంట భర్త, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.హరిసింగ్ నాయక్, బయ్యారం వైస్ ఎంపీపీ తాతా గణేష్, 11వ వార్డు కౌన్సిలర్ జేకే శ్రీనివాస్ ఉన్నారు.

పేదలను నిర్వాసితులుగా చేయొద్దు


సమస్యలు తెలుసుకుంటున్న సాబీర్‌పాషా

సూపర్‌బజార్(కొత్తగూడెం): అభివృద్ధి పేరుతో పేదలను నిర్వాసితులను చేయొద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతినగర్ రోడ్డు విస్తరణ ప్రాంతంలో బుధవారం సీపీఐ ప్రతినిధి బృందం పర్యటించి బాధితులను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ.. అభివృద్ధిని ఎవరూ అడ్డుకోరని కానీ ఆ అభివృద్ధి పేద ప్రజలను రోడ్డుపాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. 30 అడుగుల మేరకే రోడ్డు విస్తరణ చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారని మున్సిపాలిటీలో ఏకపక్షంగా 40 అడుగుల రోడ్డు విస్తరణ చేపడితే వందలాది మంది ఇల్లు కోల్పోయి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని, ఆరు వార్డుల పరిధిలో చేపడుతున్న ఈ రోడ్డు విస్తరణ వల్ల పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. 30 అడుగుల రోడ్డుకే పరిమితం చేస్తామని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని విమర్శించారు. రోడ్డు విస్తరణలో బడాబాబుల ఇళ్లను కాపాడుతూ పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ స్పందించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. పి.సత్యనారాయణచారి, పరమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలతో తహసీల్దార్ సమావేశం

జూలూరుపాడు: స్థానిక తహసీల్‌లో బుధవారం తహసీల్దార్ శారద బూత్ లెవల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 26,677 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 13,222, మహిళలు 13,455 మంది ఉన్నట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా 308 ఇళ్లలో ఆరుగురు ఓటర్ల కంటే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. ఆరు కంటే ఎక్కువ ఓట్లు ఉన్న ఇళ్లకు వెళ్లి పరిశీలించాలని బీఎల్‌ఓలకు ఆమె సూచించారు. అర్హులైన వారే ఉన్నారా? లేదా ఒకే ఇంట్లో ఉంటున్నారా? లేక వేరే ఎక్కడైనా ఉంటున్నారా? ఎవరైనా చనిపోయారా? అనే వివరాలు సేకరించి నమోదు చేయాలన్నారు. సమావేశంలో డీటీ కిషోర్, గిర్దావర్ తిరుపతిరావు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం పరిశీలన

ఇల్లెందురూరల్: పోలారం గ్రామపంచాయతీకి ఇటీవల ప్రభుత్వం 33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేసింది. అవసరమైన స్థలం కేటాయింపు కోసం ఉన్నతాధికారుల ఆదేశం మేరకు బుధవారం సర్పంచ్ వాంకుడోత్ సరోజిని, ఆర్ఐ కామేశ్వరరావు, సిబ్బంది పలు ప్రాంతాలలో పర్యటించారు. ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో అటవీశాఖకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. గతంలో ఎంపిక చేసిన స్థలంలోనే నిర్మించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు.

సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడిగా ఖాజాబాబా



కొత్తగూడెంఅర్బన్: సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, సికింద్రాబాద్ డివిజనల్ అధ్యక్షుడిగా భద్రాచలం బ్రాంచ్‌కు చెందిన ఎస్కే ఖాజాబాబా ఎన్నికయ్యారు. బుధవారం కొత్తగూడెం వచ్చిన సందర్భంగా యూనియన్ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఖాజాబాబా మాట్లాడుతూ.. తనకు బాధ్యతలు ఇచ్చిన అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పేరుకపోయిన ధాన్యం


రెడ్డిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం

పాల్వంచరూరల్: మండలంలోని రెడ్డిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని కాంటా పెట్టడంలో జాప్యం చేయడంతో ధాన్యం నిల్వలు భారీగా పేరుకపోయాయి. కేంద్రంలో సుమారు పది లారీ లోడ్ల ధాన్యం నిల్వ ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం గ్రీవెన్స్ డేలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన కలెక్టర్ ధాన్యాన్ని కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, డీసీఓను ఆదేశించగా.. అదేరోజు తహసీల్దార్ రంగాప్రసాద్, డీసీఓ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సొసైటీ అధికారులను ఆదేశించారు. అయినా నేటికీ కొనుగోలు ప్రక్రియను ప్రారంభించ లేదని బుధవారం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి

చుంచుపల్లి: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను గోస పెట్టొద్దని, తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను నివారించాలని సీపీఐ అనుబంధ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బందెల నర్సయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు వట్టికొండ మల్లికార్జునరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన దీక్షల శిబిరాన్ని బుధవారం సందర్శించి భోజన పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఏర్వ రాంచందర్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.